

అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



తిరుచానూరు: శ్రీ పద్మావతి అమ్మవారిని శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారు అమ్మవారిని వీఐపీ బ్రేక్ సమయంలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారికి వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



గూడూరులో కూలిన చెట్టు మొదలు



వేరుశనగ పొలంలో నిలిచిన నీరు

ఉరుములు, మెరుపులతో..

అకాల వర్షం.. పంటకు నష్టం..!

ప్రజాశక్తి - గూడూరు టౌన్ / బిఎన్ కండ్రిగ

ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. గూడూరులోని పటేల్‌వీధిలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఇంటి ప్రహరీగోడ పడిపోయింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బిఎన్ కండ్రిగలో ఉరుములు మెరుపులతో గంటపాటు భయానకంగా వాతావరణం మారిపోయింది. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వేరుశనగ పూర్తిగా దెబ్బతింది. మిరప పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపరిహారం గుర్తించడమే తప్ప ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదని వాపోయారు. బిఎన్ కండ్రిగలో వరుసగా రెండోసారి పెద్దఎత్తున వర్షం కురిసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



'పెద్దాయన' పయనమెటో..!

ఎస్సీవీ వైపు జనసేన, బీజేపీ చూపు
వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ..!

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి రాజకీయాల్లో మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి తర్వాత అంతటి రాజకీయ చతురత కల్గిన ఏకైక వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడనే చెప్పుకోవాలి. అధికారంలో ఉన్నా..లేకపోయినా..!! పదవిలో ఉన్నా..లేకపోయినా ప్రజల్లో ఆయన చరిష్మా ఏ మాత్రం తగ్గకపోవడమే అందుకు తార్కాణం. అయితే దశబ్దకాలంగా తీవ్ర రాజకీయ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న శ్రీకాళహస్తి పెద్దాయన ఎస్సీవీకి ఏదీ కలిసి రావడం లేదు. నమ్ముకున్న పార్టీలు నట్టేట ముంచుతున్నాయి. వస్తాయన్న పదవులు, ఇస్తారన్న టెక్కెట్టు ఏదీ దక్కడం లేదు. దీంతో ఆయన వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని గట్టిగానే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా? లేక వైసీపీ, టీడీపీ కాకుండా ఇంకేదైనా పార్టీ నుంచి బరిలోకి దిగుతారా..? అన్నది తేలాల్సి ఉంది.

సాధారణ ఎన్నికలకు సరిగ్గా ఇంకా ఏడాది కాలం సమయం ఉందన్న నేపథ్యంలో శ్రీకాళహస్తి రాజకీయాల్లో వేడి రాజుకుంటోంది. అసలే వేసవి ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారు. డిసెంబర్ మూడో వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అందరూ భావిస్తున్నారు. అయితే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో మాత్రం అప్పుడే ఎన్నికల వాతావరణం వేడెక్కింది. వరుసగా జరుగుతున్న సంఘటనలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు తెర లేపింది. తాజాగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తన జన్మదినోత్సవం సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని సూచనప్రాయంగా కార్యకర్తల నడుమ చెప్పడంతో ఒకింత సంచలనానికి గురి చేసింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే వివిధ పదవుల్లో కొనసాగిన బొజ్జల గోపాకష్ణారెడ్డి తో విభేదించి ఆయన 2004 ఎన్నికల్లో రాత్రికి రాత్రి కాంగ్రెస్లో చేరి టికెట్ తెచ్చుకొని అనూహ్యంగా విజయం సాధించారు. ఆ తర్వాత ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. తిరిగి తెలుగుదేశంలో చేరారు. అక్కడ నిరాదరణకు గురయ్యారు. 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరినా అదే నిరాదరణ కొనసాగింది. అంతేకాకుండా ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో ఆయన దాదాపు నాలుగేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారని చెప్పవచ్చు. ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని పార్టీ అధిష్టానం రెండుసార్లు ఆశలు పెట్టి మొండి చెయ్యి చూపించింది. అంతేగాకుండా ఆయనకు ఎమ్మెల్సీ పదవి రాకుండా కొందరు తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. రాజకీయంగా కనుమరుగు అయ్యారనే సమయంలో జన్మదినం సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని సూచన ప్రాయంగా చెప్పడంతో రాజకీయ దుమారం రేగుతోంది. అయితే ఏ పార్టీ తరఫున పోటీ చేస్తారనేది మాత్రం చెప్పలేదు. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేయడం దాదాపు ఖరారుగా కనిపిస్తోంది.

ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో విభేదించిన ఆయన బావమరిది సామాను శ్రీధర్ రెడ్డి రెండు రోజుల క్రితం నూతన గహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. తాను కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పడం కొసమెరుపు. ఇప్పటికే టిడిపి జనసేన జతకడితే ఏ ఏ నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ చేస్తారనే విషయాలపై అధిష్టానం దష్టి పెట్టింది. తిరుపతి జిల్లాలో తిరుపతికి ఎన్వి ప్రసాద్, శ్రీకాళహస్తికి ఎస్సీవీ నాయుడు పేర్లు జాబితాలో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా జనసేన తరపున పోటీ చేయడానికి ఎస్సీవీ నాయుడు కూడా సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఇదే జరిగితే అటు వైసిపికి ఇటు టిడిపికి ఇబ్బందులు తప్పేలా లేవు. ఆయన అనుచరులు, అభిమానులు రెండు పార్టీల్లోనూ ఉన్నారు.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకున్న జనసేన అధిష్టానం ఎస్సీవీ నాయుడు వైపు మొగ్గు చూపిస్తోందని సమాచారం. టిడిపి, జనసేనతో పొత్తు లేకుంటే బిజెపి తరపున పోటీ చేయడానికి కోలా ఆనంద్ ఉత్సాహం చూపుతున్నారు. అంతే కాకుండా ప్రచారం చేసుకుంటున్నారు. అధికార పార్టీ తరపున బియ్యపు మధుసూదన్ రెడ్డి తిరిగి పోటీ చేయనున్నారు. ఎస్సీవీ నాయుడు జనసేన తరపున పోటీ చేస్తే ఎలా ఉంటుందనే చర్చ కూడా జరుగుతోంది.



రైతుసంఘం సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు వి.క్రిష్ణయ్య

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే..

సహకార రంగాన్ని తెరిపించాలి

రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.క్రిష్ణయ్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జిల్లాలో మూతబడిన సహకార చక్కెర ఫ్యాక్టరీలు, పాడి పరిశ్రమలను తెరిపించాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.క్రిష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తిలో రైతుసంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వి.క్రిష్ణయ్య మాట్లాడుతూ పాల రైతులకు లీటరుకు 4 రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం నాలుగేళు గడిచినా అతీగతీ లేదని విమర్శించారు. పాల ధరలను పెంచకపోగా గుజరాత్‌లోని అమూల్ డెయిరీకి రాష్ట్రంలోని పాల రైతులను, సహకార రంగాల ఆస్తులను అప్పగించడం దారుణమన్నారు. చెరకు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు నాలుగేళ్లవుతున్నా నేతమ్స్, మయూరి పరిశ్రమ యాజమాన్యం చెల్లించలేదన్నారు. చెరకు రైతులకు బకాయిలను వెంటనే చెల్లించి, తక్షణమే మూసివేసిన చెరకు పరిశ్రమలను తెరిపించాలని, చెరకు రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల పిడుగుపాటుకు మృతిచెందిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి పది లక్షల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. కురుస్తున్న అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి జనార్ధన్, హేమలత, అంగేరి పుల్లయ్య, శివకుమార్, ధనంజయులు, శంకరయ్య, బత్తెమ్మ, ముని శంకర్, వెంకటేశు, కష్ణయ్య, మణి, గంధం మణి, పెనగడం గురవయ్య, నాగలాపురం నాగరాజు పాల్గొన్నారు.

సిజీరియన్ లేని ప్రసవాలకు ప్రాధాన్యత

తిరుపతిలో 'మిడ్ వైఫెరి లెడ్ కేర్ యూనిట్'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సిజీరియన్ లేని ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తిరుపతిలో మిడ్ వైఫెరి లెడ్ కేర్ యూనిట్‌ను ప్రారంభించామని, శిక్షణ పొందిన 30 మంది డాక్టర్లకు ఏమాత్రం తీసిపోమని నిరూపించారని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో మిడ్ వైఫరీ లెడ్ కేర్ యూనిట్‌లను ప్రారంభించి, అంతర్జాతీయ మిడ్ వైఫరీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే తిరుపతిలో మొదటి మిడ్ వైఫరీ లెట్ యూనిట్ ఏర్పాటు కావడం గొప్ప విషయమని అన్నారు. దేశంలోనే ఒక్క మన రాష్ట్రం మాత్రమే ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. గతంలో పెరుగుతున్న జనాభాకు ఆహార ధాన్యాల కొరత రాకుండా గ్రీన్ రెవల్యూషన్ ఏర్పాటుతో ఆహార ఉత్పత్తులను పెంచగలిగామని, అందులో వాడుతున్న రకరకాల మందుల వల్ల భూమి ,వాతావరణం కాలుష్యం అవుతున్న కారణంగా నేడు మనం తిరిగి పాత పద్ధతిలో ప్రకతి వ్యవసాయం ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. నేడు అదే రీతిలో మిడ్ వైఫరీ అవసరమని గుర్తించి యునిసెఫ్ సహకారంతో శిక్షణ ఇవ్వడం సంతోషం అని అన్నారు. గతంలో ప్రసవాలు గ్రామంలో మిడ్ వైఫరీ లు ఇంటి వద్దనే చేయడం జరిగేదని, తన తల్లి కూడా ఇంకా తనకు పురుడు పోసిన సుగుణమ్మను గుర్తుచేస్తూ ఉంటుందని, మన మధ్య లేకపోయినా వారు మన మనసుల్లో ఉంటారని అన్నారు. మీ వంతు సహకారం అందించి ఆసుపత్రులపై భారం తగ్గించే విధంగా చూడాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు. హైరిస్క్ వార్డులో పర్యటించి అందుతున్న వైద్య చికిత్సలను పరిశీలించారు. ఎస్. పి. గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మరియా రోజమ్మ, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.పార్థసారధి, ఫెర్నాండెజ్



ఫౌండేషన్ రాధారెడ్డి, డాక్టర్ శ్రీధర్ ర్యావంకి, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ కె.నాగమునేంద్రుడు, ఎస్. వి. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌చంద్రశేఖరన్, డీఎంహెచ్వో డాక్టర్.యు.శ్రీహరి, మిడ్‌వైఫరీ అధ్యాపకురాలు బి.ఎస్.హేమలత, డాక్టర్ భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.



కుంభాభిషేకాలు చేస్తేనే దేశం సుభిక్షం

కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజేయేంద్ర సరస్వతి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

నదులు కాలుష్యం చేయకుండా కాపాడాలని, కుంభాభిషేకాలు చేస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని శ్రీశ్రీశ్రీవిజేయేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. శ్రీ తాతయ్య గుంట గంగమ్మకు మహా కుంభాభిషేకంలో భాగంగా శుక్రవారం అమ్మవారి విగ్రహ పున్ణప్రతిష్ట, కలశ ప్రతిష్ట నిర్వహించి సర్వ దర్శన భాగ్యం భక్తులకు కల్పించారు. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయం చేరుకున్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజేయేంద్ర సరస్వతి స్వామి వారికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్. కె.రోజా, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. పీఠాధిపతి ముందుగా యజ్ఞ శాలలో నిర్వహించే హెూమం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గర్భాలయంలో గంగమ్మ తల్లి విగ్రహ పున్ణ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయం శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి భక్తులనుద్దశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అలయాలు పున్ణ నిర్మాణాలు చేపట్టి కుంభాభిషేకాలు నిర్వహించాలని అప్పుడే గ్రామం, జిల్లా, రాష్టం, దేశం సుభిక్షంగా ఉంటుందని చూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష,ఉప మేయర్ భూమన అభినయ రెడ్డి, ఆలయ ఈఓ ముని కష్ణయ్య, ఆలయ ఛైర్మన్ కట్టా గోపి యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు జేఈవో అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల, శ్రీపద్మావతి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జేఈవో సదా భార్గవి శుక్రవారం అభినందించారు. కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి జేఈవో సదా భార్గవి నేతత్వంలో, డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో అనేక చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, వారిని చదివించడం పై ప్రత్యేక దష్టి పెట్టడంతో ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులను జేఈవో తన చాంబర్లో అభినందించారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని అధ్యాపకులకు జేఈవో సూచించారు. పోటీ పరీక్షల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆశీర్వదించి, ఇందుకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి, ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

'కల్యాణమస్తు, తోఫా'కు రూ.3.34 కోట్లు జమ : ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 12,132 మంది లబ్ధిదారులకు వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద రూ.87.32 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి జమ చేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డితో కలిసి రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా సంబంధిత అధికారులు, లబ్దిదారులతో కలిసి హాజరయ్యారు. రోజా మాట్లాడుతూ జిల్లాలో 418 మంది లబ్దిదారులకు 3.38 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. వధూవరులు ఇద్దరికీ 10 వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ పిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్య వివాహాలను నివారించడం, పాఠశాలల్లో చేరికల శాతాన్ని పెంచడం, డ్రాపౌట్ రేట్‌ను తగ్గించడం లక్ష్యాలుగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా లబ్దిదారైన వధువు, ఆమెను వివాహం చేసుకునే వరుడు తప్పని సరిగా వివాహ తేదీ నాటికి వధువు వయస్సు 18, వరుడి వయస్సు 21 ఏళ్ళు ఖచ్చితంగా నిండాలని ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ల కింద అర్హులైన లబ్దిదారుల ఎంపిక జరుగుతోందని అన్నారు. ప్రతి త్రైమాసికానికీ ఒకసారి లబ్దిదారుల ఎంపిక ఉంటుందని, వధూవరులు వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలనీ, సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి వివరాలను ధవీకరించుకుని చేసిన ప్రతిపాదనల మేరకు ప్రతి ఏటా ఫిబ్రవరి, మే, ఆగష్టు, నవంబర్‌లలో ఆయా త్రైమాసికాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు. ఎస్సీలకు లక్ష, ఎస్సీల కులాంతర



వివాహాలకు లక్షా 20వేలు, ఎస్టీలకు లక్ష, ఎస్టీల కులాంతర వివాహాలకు లక్షా 20వేలు, బిసీలకు 50వేలు, బీసీల కులాంతర వివాహాలకు 75వేలు, మైనార్టీలకు లక్ష, విభిన్న ప్రతిభావంతులకు లక్షా 50వేలు అందిస్తున్నామన్నారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల వివాహాలకు 40వేలు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పథక సంచాలకులు డి ఆర్ డి ఏ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, మెప్మా రాధమ్మ, డిఆర్డీఏ అదనపు పిడి ప్రభావతి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్వర్ణరథంపై పద్మావతి అమ్మవారు

తిరుచానూరు: శ్రీపద్మావతి అమ్మవారి వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం స్వర్ణరథం పై ఆశీనులై భక్తులను సాక్షాత్కరించారు. ఆలయంలో ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీపద్మావతి అమ్మవారి ఉత్సవ మూర్తిని అర్చకులు స్వర్ణరథంపై ఆశీనురాలిని చేశారు. భక్తులు తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ రన్నరప్‌గా చిత్తూరు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఏపి సిఎం కప్ పోటీల్లో బాగంగా శుక్రవారం జరిగిన ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో విజయనగరం విజయం సాధించిగా, చిత్తూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. అంతకుముందు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కబడ్డీ పోటీలలో బాలిక విభాగం ప్రథమ స్థానం, బాలుర విభాగం మూడవ స్థానంలో నిలవడం పట్ల తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు తిరుపతి జిల్లా బాలికల జట్టు అత్యుత్తమమైన ప్రదర్శన చేశారని భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్లో విజయం సాధిస్తారని ఆకాంక్షించారు. తదనంతరం చిత్తూరు జిల్లా, విజయనగరం జిల్లా ఫుట్బాల్ ఫైనల్స్ విజయనగరం జిల్లా చిత్తూరు జిల్లా మధ్యన జరిగే మ్యాచ్ ప్రారంభానికి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్



పాల్గొన్నారు. డైనమాస్ ఫుట్బాల్ క్లబ్ సీనియర్ ఫుట్బాల్ ప్లేయర్స్ వీరికి పరిచయ కార్యక్రమం చేశారు ఈ మ్యాచ్లో విజయనగరం జిల్లా 3 గోల్స్ వేయగా చిత్తూరు జిల్లా ఒక గోల్ వేయడంతో విజయనగరం జిల్లా విజేతగాను చిత్తూరు జిల్లా రన్నర్స్ గాను నిలిచారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు టీడీపీ నిరసన



ప్రజాశక్తి-చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందంటూ శుక్రవారం చంద్రగిరిలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నూర్ జంక్షన్ నుంచి టవర్ క్లాక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే 9 ఏళ్లలో ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. ఎంతమందికి ఉపాధి కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గంజాయి మత్తు, మద్యం మత్తులో చంద్రగిరి ఉందన్నారు. ఎన్నికల ముందు క్రికెట్ టోర్నమెంట్లు, స్వీట్లు, చీరలు పంచడం వంటి కార్యక్రమాలు చేపట్టి అభివద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఉపాధి, ఉద్యోగాల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

మొగరాల పాఠశాలలో జేసీ పరిశీలన



ప్రజాశక్తి-పాకాల: మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ బాలాజీ అంబేద్కర్, బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బీఆర్ బుద్ధుడు, అంబేద్కర్‌ల బాటలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాబ్జి, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు ఆనందయ్య, ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ



ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట పంచాయతీలోని జ్యోతినగర్, అనై నగర్‌లోని యువతకు శుక్రవారం చేయూత సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచ్ నగేషం, హెచ్ఎం ఆల్బర్ట్ ప్రేమ్‌చంద్ పాల్గొని యువతకు క్రికెట్ బ్యాట్ లు, వాలీబాల్, నెట్, షటిల్ బ్యాట్‌లు, బాళ్లు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేషం మాట్లాడుతూ చేయూత సోషల్ సర్వీస్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. యువత వేసవి సెలవుల్లో సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి క్రీడలపై మక్కువ చూపాలని కోరారు. చేయూత సోషల్ సర్వీస్ అధ్యక్షురాలు ప్రత్యూష మాట్లాడుతూ వేసవిలో యువత క్రీడలపై దష్టి పెట్టి మానసిక ఉల్లాసాన్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో చేయూత సంస్థ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు నగేష్, జూలియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జూన్‌లోపు నాడు-నేడు పనులు పూర్తిచేయాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను జూన్ ఒకటో తేదీలోపు పూర్తి చేయాలని పుత్తూరు డీవైఈవో రఘురామయ్య, ఎంఈవో తిరుమలరాజు సూచించారు. శుక్రవారం పరమేశ్వరమంగళం ప్రైమరీ స్కూలు, ఉన్నత పాఠశాల, కేబీఆర్‌పురం ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు నాడు-నేడు పనులను జూన్ ఒకటో తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేదని.. పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయకుంటే పోరాటం

ప్రజాశక్తి-వెంకటగిరి: సీపీఎస్ రద్దు చేయకుంటే పోరాటాలు తప్పవని తిరుపతి జిల్లా సీపీఎస్ జిల్లా అధ్యక్షులు రేగంటి దేవానంద్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఎస్ రద్దు కోరుతూ సమావేశం నిర్వహించారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ వెంకటగిరిలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఈనెల 10వ తేదీన జరగబోవు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానం తెస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అనంతరం వెంకటగిరి తాత్కాలిక తాలూకా కమిటీకి అధ్యక్షులుగా యం.డి.సలీం, కార్యదర్శిగా ఎస్.సురేష్‌ను, కమిటీ సభ్యులుగా ప్రకాష్‌రావు, చిరంజీవిలను నియమించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పంచాయతీలో బీటీఆర్ కాలనీ ఒకటో లైన్ నుంచి తిరుమల నగర్ ప్రధాన మార్గాన్ని కలుపుతూ ఇటీవల అసంపూర్ణంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభం చేశారు. గతంలో కేటాయించిన నిధులతోనే ఈ అసంపూర్ణ సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు. అడవుల నుండి వర్షపునీరు, తెలుగుగంగ వథా నీరు ఎస్బీఎన్ కాలనీ నుంచి మంగళం చెరువు వరకు ప్రవహిస్తోంది. ఈ క్రమంలో ఎస్బీఎన్ కాలనీ, మంగళం క్వార్టర్స్, బీటీఆర్ కాలనీ ఒకటో లైను వద్ద అధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్డుపై ప్రవహించి రోడ్డు మార్గాన్ని దెబ్బతీస్తోంది. ఇక్కడ కల్వర్టు నిర్మాణం చేపట్టడానికి గత ఆరు నెలలకు ముందే ఖరారు అయిన టెండర్ దక్కించుకున్న వారు ఇప్పటివరకు పనులు మొదలు పెట్టకపోవడం స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో రాణించాలి

- సీఎం కప్ పోటీల్లో మొదటిస్థానంలో విశాఖపట్టణం
- ద్వితీయ, తృతీయ స్థానాల్లో పశ్చిమ గోదావరి, ప్రకాశం
- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రం, దేశం గర్వించే స్థాయికి ఎదగాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు ముగిశాయి. స్థానిక పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆడిటోరియంలో సీఎం ట్రోఫీ బహుమతులను విజేతలకు అందించే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలు తిరుపతిలో జరగడం సంతోషకరమని..ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందుకున్న విశాఖపట్నం క్రీడాకారులను, అధికారులను అభినందించారు. తాను వైజాగ్‌లో మెట్రోపాలిటన్ కమిషనర్‌గా చేశానన్నారు. అలాగే రెండోస్థానంలో నిలిచిన పశ్చిమ గోదావరి జిల్లా క్రీడాకారులకు బహుమతులు అందిస్తూ తాను జాయింట్ కలెక్టర్‌గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. మూడో స్థానంలో ప్రకాశం జిల్లాకు బహుమతి అందించారు. ఇక్కడ ఓడిన వారు బాధపడాల్సిన అవసరం లేదని.. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి ఇక్కడ ఫైనల్ కు వచ్చారని.. క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమన్నారు. తక్కువ సమయంలో దాదాపు 5,500 మంది క్రీడాకారులు , కోచ్‌లకు బస, వసతి, రవాణా , గ్రౌండ్ ప్రిపరేషన్ వంటివి షెడ్యూల్ నిర్ణయించి రాష్ట్ర స్థాయి క్రీడలు తిరుపతిలో నిర్వహించడానికి అంగీకరించిన శాప్ అధికారులకు, ఇక్కడ ఏర్పాట్లు పర్యవేక్షించిన సీఈవో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. 14 క్రీడలకు, ఓవరాల్ ఛాంపియన్ షిప్ 3 జిల్లాలకు సీఎం కప్‌లను అందించారు. కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని , శాప్ మెంబర్ శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్ ధర్మారావు, స్పోర్ట్స్ సీఈవోలు చిత్తూరు ఉమ్మడి జిల్లా మురళీకష్ణ, విజయనగరం రామ్ గోపాల్, రిటైర్డ్ శాప్ రిటైర్డ్ ఏడీ దేవానంద్, స్పోర్ట్స్ ఏవో సయ్యద్ బాషా, సీసీ చీఫ్ కోచ్ బాలాజీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

సదాశివ గిరిజన కాలనీలో పారిశుద్ధ్య చర్యలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని సదాశివ ఎస్టీ కాలనీలో గురువారం సర్పంచ్ విరిత, దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించారు. రోడ్లపై పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునినరేష్ కుమార్, వైస్ సర్పంచ్ పద్మావతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు నిరాకరించిన తహశీల్దారు



ప్రజాశక్తి-బాలాయంవల్లి: వ్యవసాయ భూముల పాసు పుస్తకాలు చేయనని తహశీల్దారు నిరాకరించారని.. మండలంలోని కడగుంట గ్రామానికి చెందిన వప్పుతొట్టి మస్తానయ్య గురువారం విలేకరులతో తన ఆవేదన వ్యక్తం చేశాడు. పాసుపుస్తకాల కోసం ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్నానని..వీఆర్‌వో, ఆర్ఐ, అప్పటి తహశీల్దార్లు ఫైల్ అప్రూవ్ చేశారని.. రెండు రోజులు సెలవు కావడంతో ఆన్‌లైన్ చేయడంలో ఆలస్యం అయిందని.. ప్రస్తుతం వచ్చిన తహశీల్దార్‌ను పలుమార్లు కలిసినా పాసుపుస్తకాలు చేసివ్వకుండా కాలం వెళ్లదీస్తున్నారని వాపోయాడు. ఉన్నతాధికారులు స్పందించి విచారించి తహశీల్దారు ప్రజలకు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నారాయణ విద్యార్థులు ఎంఎన్‌సీ కంపెనీలకు ఎంపిక



ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడంతో 550 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వినయ్ కుమార్ తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.4.2 లక్షలు నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ విశ్వక్సేనరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరపురంలో వేసవిలో శిక్షణ



ప్రజాశక్తి-కేవీబీపురం: ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో పిల్లలకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజా ప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్లు చంద్రశేఖర్, వేణుగోపాల్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పిల్లలకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు వేసవిలో వడదెబ్బ తగలకుండా చల్లటి వాతావరణంలో ఆటలాడుకోవడంతో పిల్లలు ఆరోగ్యవంతంగా.. ఉత్సాహంగా ఉంటారని పేర్కొన్నారు. శుక్రవారం పిల్లలకు బహుమతులు అందించారు.

బిజెపి ఎంపిని తొలగించాలి



ప్రజాశక్తి - క్యాంపస్: రెజ్లర్‌లను లైంగికంగా వేధిస్తున్న బిజెపి ఎంపిని తొలగించాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శుభమ్ బెనర్జీ, విక్కీ మహేశ్వరి డిమాండ్ చేశారు. రెజ్లింగ్ మహిళా క్రీడాకారులపై లాఠీఛార్జికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. తిరుపతి ఎస్వీయూ మెయిన్‌గేటు వద్ద ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. మోడీ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. డబ్ల్యు ఎఫ్ ఐ అధ్యక్షుడు పదవి నుంచి బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్, బండి చలపతి, యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్, చిన్న, జిల్లా ఆఫీస్ బేరర్స్ నవీన్, వినయ్, నాయకులు చంద్ర, గిరి, సురేంద్ర పాల్గొన్నారు.

తమిళనాడులో రోడ్డు ప్రమాదం

- తొట్టంబేడు వాసుల దుర్మరణం
- మృతుల్లో తండ్రీ, కొడుకు, కోడలు
- తిరువణ్ణామలై వెళ్లొస్తూ ఘటన








ప్రజాశక్తి-శ్రీకాళ హస్తి, తొట్టంబేడు: తమిళ నాడు రాష్ట్రం వేలూరు వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొట్టంబేడు మండలం కంచనపల్లెకు చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఇలా.. తొట్టంబేడు మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన దయాసాగర్‌రెడ్డి కుటుంబం శ్రీకాళహస్తి పట్టణం బంగారమ్మకాలనీ సమీపంలోని ఆర్‌సీపీ పాఠశాల వద్ద నివాసం ఉంటోంది. ఇక్కడ వారు సిమెంటు రాళ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దయాసాగర్‌రెడ్డి, సతీమణి మధుమతి, కుమారుడు సూర్యతేజరెడ్డి, కోడలు మౌనికతో కలిసి కారులో తిరువన్నామలైకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో వేలూరు వద్ద మినీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దయాసాగర్ రెడ్డి, కుమారుడు సూర్యతేజరెడ్డి అక్కడికక్కడే మతిచెందారు. దయాసాగర్ రెడ్డి సతీమణి మధుమతి, కోడలు మౌనిక తీవ్రగాయాలకు గురై కోమాలోకి వెళ్లారు. అనంతరం మౌనిక మృతి చెందింది. దయాసాగర్ రెడ్డి సతీమణి మధుమతి ఆస్పత్రిలో చికిత్స పొందు తోంది. సూర్యతేజ రెడ్డి, మౌనికకు ఇటీవలే వివాహమైంది. వీరిద్దరూ డాక్టర్లు. శ్రీకాళహస్తిలో ఆస్పత్రి నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ యువ డాక్టర్లు ఇద్దరూ మతిచెందడం కంచనపల్లెలో విషాదం నింపింది. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మామిడికాయల ట్రాక్టర్ బోల్తా

ఇద్దరు కూలీలు దుర్మరణం





ప్రజాశక్తి - తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం ఎల్విపురం దగ్గర మామిడికాయల లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. మృతులు వడమాలపేట మండలం అబ్బికండ్రిగకు చెందిన విద్యాశ్రీ (20), ఎర్రబ్బ(45)గా పోలీసులు గుర్తించారు. అబ్బికండ్రిగ మామిడికాయ తోపుల్లో మామిడికాయలు కోసుకుని వాటిని చిత్తూరుకు తరలించే క్రమంలో ట్రాక్టర్‌డ్రైవర్‌తో సహా ఆరుగురు మామిడికాయలపైన కూర్చుని ఉన్నారు. ఓవర్‌లోడ్‌తో వెళుతున్నపుడు ఘాట్ ఎక్కుతుండగా బండి అదుపు తప్పింది. ఇద్దరు కూలీలు మృతిచెందారు. రామచంద్రాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన ఉత్కర్ష మహోత్సవం



ప్రజాశక్తి-క్యాంపస్: రాష్ట్రీయ సంస్కత విశ్వవిద్యాలయంలో గత మూడురోజులుగా జరుగుతున్న ఉత్కర్ష మహోత్సవం సమాపన సమారోహం స్థానిక మహతి ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం ముగిసింది. ఈ కార్యక్రమానికి తిరుపతి సంస్కత విశ్వవిద్యాలయం మాజీ కులాధిపతి ప్రొ.వి.ఆర్. పంచముఖి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర పురుషోత్తమ స్వామి నారాయణ సంప్రదాయ సంస్థ, న్యూఢిల్లీ ప్రముఖ ఆచార్యులు మహా మహోపాధ్యాయ శ్రీశ్రీశ్రీ సాధు భద్రేశ దాస స్వామి అనుగ్రహ భాషణం అందించారు. సభాధ్యక్షులు శ్రీ శ్రీ భద్రేశదాస స్వామి మాట్లాడుతూ భారత దేశంలో గణితం, విజ్ఞానం, భాషాశాస్త్రం, సంగీతం, తత్వశాస్త్రం, శిల్పశాస్త్రం, వైద్యశాస్త్రం, రసశాస్త్రం, సాహిత్యం, జ్యోతిష్యం, వాస్తుశాస్త్రం ఇలా అన్ని రంగాలలోనూ ఉత్కర్ష స్థాయిని మన పూర్వీకులు సాధించారు. సంస్కతం ఉత్కర్ష స్థాయిని అందుకోవడానికి మనమందరం ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఆంగ్ల వైదేశిక భాషా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఈ సురేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచ్చనీచ భేదాన్ని విడిచి వారి వారి శక్తిమేరకు వారు ఉన్న ఉద్యోగస్థాయిని బట్టి కష్టపడి పనిచేస్తే తప్పనిసరిగా గొప్ప విజయాలను సాధించవచ్చని వివరించారు. ఉపాధ్యాయ వత్తి అత్యంత గౌరవప్రదమైనదని వివరించారు. గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ సూపరిండెంట్ ఎంవిఎస్. స్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏవిధంగా ఈనాడు ప్రపంచమంతా భారతీయ యోగాను స్వీకరించారో ఆ విధంగా సంస్కతం భాష ప్రపంచ భాష అవుతుందని.. మొదట ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మాటలను ఉదహరిస్తూ ప్రపంచంలోనే బలమైన, ఉన్నతమైన భాషగా సంస్కతం అవుతుందని తెలియజేశారు. సారస్వత అతిథిగా అఖిలభారత సంస్కత భారతీ సంఘటన మంత్రి, న్యూఢిల్లీ దినేశ కామత్ పాల్గొన్నారు. కులాధిపతులు ఆచార్య వి.ఆర్.పంచముఖి మాట్లాడుతూ సంస్కత భాషను ఆధునిక కాలంలో మరింత ప్రచార-ప్రసారం చేయాలనీ, ఉత్కర్ష శబ్దం యొక్క అర్థవివరణ చేయడం జరిగింది. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామ కష్ణమూర్తి అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం ఆంగ్ల వైదేశిక భాషా విశ్వవిద్యాలయంతో పరస్పర అవగాహన ఒప్పందం చేసుకోవాలని నిశ్చయించారు. కార్యక్రమమునకు కో-ఆర్డినేటర్‌గా ప్రొ.సి.రంగనాథన్ వ్యవహరించారు. సభాసంచాలనం ఆచార్యులు కుప్పా విశ్వనాథశర్మ చేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతవడ్డిపల్లిలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి'



ప్రజాశక్తి-పాకాల: అధికారంలోని వైసీపీ నాయకులు ప్రజలు మోసపోయేంతకాలం మోసం చేస్తూనే ఉంటారని, టీడీపీలోనే అందరికీ సమన్యాయం జరుగుతుందని.. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మండలంలోని మద్దినాయనపల్లి పంచాయతీ పాతవడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకండని.. మోసపోయేంత కాలం ఈ వైసీపీ నాయకులు మోసం చేస్తూనే ఉంటారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీలో కరువైందన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పక్కా గృహాలు అందరికీ అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నాయకుల పాల్గొన్నారు.

తిరుపతి అర్బన్: తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని ఆధ్వర్యంలో 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం కొప్పరవాండ్లపల్లెలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

ముత్యాలమ్మ సేవలో పులివర్తి నాని

తిరుపతి(మంగళం): మంగళం పరిధి తిరుమలనగర్‌లోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొన్నారు. మూడు రోజులపాటు ముత్యాలమ్మ ఆలయంలో మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. స్థానిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా కుంభాభిషేక కార్యక్రమానికి తిరుమల నగర్ ప్రజలు, స్థానిక టిడిపి పంచాయతీ అధ్యక్షులు అజీజ్ బాషా, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, టిడిపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, భాస్కర్ రెడ్డి, సురేష్ నాయుడు, నాగభూషణం, గోపీనాథ్, రాంజీ, తిరుమల నగర్ స్థానికులు సారధి, శ్రావణ్, హరి, శ్రీనివాసులు, రజిని తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై 'మాయావతి' స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): ఎస్సీ వర్గీకరణపై బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని, లేనిపక్షంలో ఈనెల ఏడో తేదీ హైదరాబాద్‌కు రానున్న మాయావతిని అడ్డుకుంటామని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) నాయకులు అమర్నాథ్, గోపి, వెంకట్, నరేస్ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నపుడు మొదలైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమపోరాటం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయినా నేటికీ పోరాటాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈనెల 7న మాయావతి హైదరాబాద్ పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా కేంద్రంగా అంబేద్కర్ విగ్రహం, బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్‌రావు పార్కు వద్ద ధర్నాలు చేపడతామని వెల్లడించారు.



యర్రావారిపాలెంలో ...అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎస్‌పి నాయకులు నిరసన తెలిపారు. మండల కన్వీనర్ పల్లిపాక నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై మాయావతి స్పష్టమైన వైఖరి తెలపాలన్నారు. రాజకీయ, సంక్షేమ, విద్య, ఉద్యోగ రంగాలలో బలహీనవర్గాలకు సమ న్యాయం జరగాలంటే షెడ్యూల్ కులాల వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

గూడూరు రూరల్ : ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం డిమాండ్‌చేశారు. శుక్రవారం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల్లో చైతన్యం కల్పించేందుకు మే 5 నుంచి జూన్ 15 వరకూ పల్లెల్లో మాదిగ మేల్కొల్పు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మాదిగపల్లెల్లో గ్రామసభలు జరిపి నూతన కమిటీలు వేస్తామన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు అసెంబ్లీ, తిరుపతి పార్లమెంట్‌నియోజకవర్గం, చిత్తూరులో పూతలపట్టు, గంగాధరనెల్లూరు, చిత్తూరు పార్లమెంట్ స్థానాలు ఎస్సీలకు కేటాయించారన్నారు. మాదిగలకు గూడూరు, సత్యవేడు అసెంబ్లీ, తిరుపతి ఎంపి స్థానాలు మాదిగలకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో చిగురుపాటి పవన్‌కుమార్, ఎస్ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసారం గోపాల్, జెఎసి ఛైర్మన్ ఈతముక్కల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

'నాడు -నేడు' పనుల్లో అలసత్వం వద్దు



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : నగరంలో ఇప్పటి వరకు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వారి ఏరియాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించే విషయంలో, అదేవిధంగా నాడు నేడు కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన పనుల విషయంలో అలసత్వం వహించకుండా పనులు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఎఎస్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాంబర్లో శుక్రవారం మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. చేపట్టాల్సిన పనులపై మొదట సరైన అవగాహన పెంపొందించుకోవాలని సూచిస్తూ, కింది స్థాయి సిబ్బందిపై పైస్థాయి అధికారుల పర్యవేక్షణ నిరంతరం వుండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాడు నేడు పనుల విషయంలో మన మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహణలోని 44 స్కూల్స్ నందు చేపట్టాల్సిన పెండింగ్ పనుల ఆలస్యంపై కమిషనర్ స్పందిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాడు నేడు పనులను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నగరంలో వదులుతున్న మంచినీరు సరఫరా విషయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు సమయం కేటాయించాలన్నారు. ఈ సమిక్షా సమావేశంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి

తిరుపతి అర్బన్ : తిరుపతిలో రెండు రోజులపాటు జరిగిన భక్త కవయిత్రి మాతశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి టీటీడీ అధికారులు ఉదయం పుష్పాంజలి సమర్పించారు. అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మధుసూదన రావు బందం సంగీత సభ జరిగింది. ఉదయం 11.30 గంటలకు చంద్ర శేఖర్ భాగవతార్ హరికథ గానం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎస్వీ సంగీత నత కళాశాల ఆధ్యాపకులచే నత్య కార్యక్రమం జరిగింది. తరిగొండ శ్రీ లక్ష్మీనసింహస్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీనసింహస్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.